31

# దేవుని హెచ్చరికలను అలక్ష్యం చేసే అవివేకం

## (9:20, 21 & 11:14, 15)

వాషింగ్‌టన్ యొక్క నీలి ఆకాశంలోనికి వందలకొలది అడుగుల ఎత్తుకు బూడిద రంగు పొగలు సెయింట్ హెలెన్స్ పర్వతం వేగంగా త్రోసింది. త్వరలోనే అగ్ని పర్వతం అక్కడ ప్రేలుతుందని విజ్ఞాన శాస్త్రపు రుజువు విదితమైయుంది. "హెచ్చరిక!" శబ్ద యంత్రాల గుండా, గస్తీ తిరిగే కారులు, హెలికాప్టర్ల గుండా, యింకా అనేక విధాలుగా, రేడియో, టి. వి. వగైరాల ప్రకటనల గుండా అందించబడింది. కాలవ అంచున ఉన్న గ్రామాలు, యాత్రికుల క్యాంపులు, వగైరాలను ఖాళీచేసి జనులు తమ ప్రాణాలు దక్కించుకొనడానికి పారిపోయారు.

Harry ఈ హెచ్చరికలలో దేనిని లక్ష్యపెట్టలేదు. Spirit Lake మీద ఉన్న రిక్రియేషన్ లాడ్జికి Harry కేర్ టేకర్. ఇది Saint Helens అనే కొండకు ఉత్తరంగా 5 మైళ్ల దూరంలో ఉంటుంది. రేంజర్స్ అతన్ని హెచ్చరించారు, తమతో కూడ రమ్మని అతని పొరుగువారు బతిమాలారు, ఆ మనిషి బుర్రకు అర్థమయ్యేలా తన సోదరి మాట్లాడి ఎంతో ప్రయత్నించింది. అయితే Harry వారందరిని నిర్లక్ష్యపెట్టాడు. నేషనల్ టి.విలో పండ్లు ఇకిలించి, "Harry కంటె ఈ పర్వతాన్ని గూర్చి ఎవనికి తెలియదు, అది వానిమీదికి రా తెగించదు" అని అతడన్నాడు.

మే 18, 1980న, పర్వతం అడుగున తుక తుక ఉడికిన వాయువులు తెరిచిన భూమి యొక్క నోటినుండి బయటికి పొంగి వచ్చాయి, Harry తన గుడ్లను బేకన్‌ను వండుకున్నాడు, ముక్కలతో తన పదహారు పిల్లులకు తిండిపెట్టాడు. నీటుగా గడ్డి కత్తిరించబడిన తన లాన్‌చుట్టు మొక్కలను నాట సాగాడు. సరిగ్గా 8:31కి పర్వతం పగిలింది.

హీరోషిమాను నాశనం చేసిన ఆటమ్‌బాంబ్ కంటె 500 రెట్లు శక్తితో అగ్ని పర్వతం భయంకరంగా లేచింది. కోట్ల కొలది టన్నుల రాళ్లు శిథిలమైపోయి ఆకాశంలోనికి పది మైళ్లు ఎత్తుకు ఎగసి మేఘాల్లో కన్పించకపోయాయి. 150 మైళ్ల వైశాల్యంలో ఉన్న సమస్తాన్ని చదును చేస్తూ, షాకు తరంగాల శబ్దం కంటె ఎక్కువ వేగంతో వెళ్లాయి. పర్వతం ప్రక్క గుండా 50 అడుగుల ఎత్తున బూడిద, బురద క్రిందికి ప్రవహించింది.

తాను ఒకప్పుడు నివసించిన వాషింగ్‌టన్ మూలలో Harryని గూర్చి ఉత్సాహపూరిత

గీతాలు పాడేవారు – మొండి ముసలివాడు హెచ్చరికలను లక్ష్యపెట్టకపోయాడని పాడుతారు.[1]

పాపులకు దేవుని బూర ధ్వనుల హెచ్చరికలను గూర్చి పలు పాఠాలలో చర్చించాం: మొదటి నాలుగు బూరలు ఊదబడగా, తమ దారుణమైన పరిస్థితిని గూర్చి జనులను మేల్కొల్పడానికి (ఈతి బాధలు) ప్రకృతి విపత్తులను దేవుడు ఉపయోగించాడు. అయిదవ బూర ఊదినప్పుడు, పాపము తెచ్చు బాధచే బాధింపబడడానికి దయ్యపు సంబంధమైన మిడతలు తేబడ్డాయి. పాపులను తమ బుద్ధికి తీసికొని రావడానికి ఆరవ బూరతో "నరకమునుండి గుఱ్ఱపు రౌతులు" తేబడ్డారు. దీనియంతటికి ప్రతి స్పందన ముసలి Harry వంటిదేనని చెప్పడానికి చింతిస్తున్నాను. తాము పొందిన హెచ్చరికలను జనులు ఎలాగో నిర్లక్ష్యం చేశారు:

> ఈ దెబ్బలచేత చావక మిగిలిన జనులు, దయ్యములను, చూడను వినను నడువను శక్తిలేనివై, బంగారు వెండి కంచు రాయి కఱ్ఱలతో చేయబడిన తమ హస్త కృతములైన విగ్రహములను పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారుమనస్సు పొందలేదు. మరియు తాము చేయుచున్న నరహత్యలును మాయమంత్రములును జారచోరత్వములును చేయకుండునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు (9:20, 21).

ఏడు బూరలను నేను చదువుచుండగా, 2 పేతురు 3:9, 10 నాకు జ్ఞాపకం వచ్చింది:

> కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు. అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును.

ఈ వచనాలు పలు ప్రాముఖ్యమైన సత్యాలను ఉపదేశిస్తున్నాయి: (1) ప్రభువు తన రాకడను ఆలస్యం చేస్తున్నారు – ఎందుకంటె ప్రజలు నశించిపోవడం ఆయనకు యిష్టం లేదు. (2) పాపులు మారుమనస్సు పొందాలని ఆయన కోరుతున్నారు, ఎందుకంటే మారుమనస్సు ద్వారానే వారు ఆయన వైపునకు మళ్లగలరు. (3) ఏదో ఒక సమయంలో, ప్రభువు తన శాంతాన్ని మానుకుంటారు, ప్రభువు దినం వస్తుంది. అప్పుడు ఆయన హెచ్చరికలను అలక్ష్యం చేసినవారు ఆయన ఉగ్రతకున్న నిండు బలాన్ని అనుభవిస్తారు. ఈ చర్చనీయాంశాలన్నీ (ప్రతి ఒక్కటి) ఏడు బూరలపైనున్న లేఖనాలలో పెంపు చేయబడింది.

ఈ పాఠంలో, ఆరవ బూరను గూర్చిన స్టడీని ముగించి (9:20, 21) – ఏడవదానికి ఎదురు చూస్తాం (11:14, 15).

## ప్రజలు నశించిపోవడం ప్రభువుకు యిష్టం లేదు (9:20)

"ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక ప్రభువు మీయెడల దీర్ఘశాంతం గలవాడై యున్నాడు" (2 పేతురు 3:9).

విశ్వం మీద పాపపు ప్రభావానికి మొదటి నాల్గు బూరలు ప్రాతినిధ్యమిస్తున్నట్టు చెప్పుకున్నాం. అయిదవ బూర పాపము పాపిమీద కనుపరచే ప్రభావానికి ప్రతినిధిగా ఉంది. ఆరవ బూర యితరుల మీద పాపపు ప్రభావాన్ని కనుపరచుతుందనుకున్నాం. మానవ స్వయం సంతృప్తి, గర్వం, "తనదే న్యాయమనుకునే భావాల గుండా దేవుని ప్రయాసలు వాని మార్గాన్ని మార్చుకొనడానికి పంపనుద్దేశింపబడ్డాయి."[2] Leon Morris యిలా రాశాడు,

> మనలను మారుమనస్సుకు పిలవడానికి మన పాపము యొక్క చెడ్డ ఫలితాలను ఉపయోగించుకుంటాడు. మానవ పాపపు ఫలితపు దృష్టిలో దయ్యపు సంబంధమైన సైన్యాలను విడిపించడంలో యోహాను చూస్తున్నాడు. అయితే మరొకవైపునుండి దేవుడు శిక్షిస్తున్నాడు, దేవుని శిక్ష గురిలేనిది కాదు. సరిగా దాన్ని అంగీకరించితే దిద్దుబాటుకు అది నడిపించవలసియుంది.[3]

దేవుడు ప్రతి వ్యక్తి విషయంలో అక్కరగలవాడైయున్నాడు. యోహాను నాటి జనుల విషయం ఆయన అక్కర గలవాడైయున్నాడు (ప్రకటన 9:20). ఆయన నీ గురించి అక్కర గలవాడైయున్నాడు; నా విషయమై అక్కర గలవాడైయున్నాడు.

## అందరు మారుమనస్సు పొందాలని ఆయన కోరుతున్నాడు (9:20, 21)

### దేవుడు కావాలని కోరుతున్నది

ప్రతి ఒక్కరు మారుమనస్సు పొందాలని దేవుడు కోరుతున్నాడు: "ఎవరును నశింపవలెనని ఆయన కోరడం లేదు గాని అందరు మారుమనస్సు పొందాలని ఆయన కోరుతున్నాడు" (2 పేతురు 3:9). పాపము మనలను దేవునినుండి దూరం చేస్తుంది (యెషయా 59:1, 2), ఆ పాపమునుండి మరలి ఆయన వద్దకు తిరిగి రావాలని ఆయన కోరుతున్నాడు.

Daniel Russell యిలా అన్నాడు,

> అందువలన మారుమనస్సుకు బైబిలు ఒక దీర్ఘమైన ప్రేరేపణయై ఉంది. మారుమనస్సు పొందునట్లు మోషే జనులకు పిలుపునిచ్చాడు. "తిరిగి రండి, తిరిగి రండి, మీరెందుకు మరణిస్తారు?" అని ప్రవక్తలు విలపించారు. అరణ్యము, ఎడారి, వికారమైన రూపంలో బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి మారుమనస్సు పొందుడని ఆదేశించాడు. యేసు తానే చేసిన ఉపదేశంలోను ఆ పిలుపు తరచుగా ఉంది. "నేను నీతిమంతుల కొరకు కాదుగాని పాపులను మారుమనస్సుకు పిలువ వచ్చితిని." "... మారుమనస్సు పొంది బాప్తిస్మము

> పొందుదని ... మీ పాపములు తుడిచివేయబడునట్లు మారుమనస్సు పొంది తిరుగుడి" ... మానవ అజ్ఞానాన్ని బట్టి గతంలో దేవుడు చూచి చూడనట్టున్న మాట వాస్తవమే గాని "ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని ఆజ్ఞాపిస్తున్నట్టు" మార్స్ కొండమీద పౌలు ప్రకటించాడు. ... మానవ శీలంలో రాడికల్‌గా మార్పులు జరగాలని కోరే రాడికల్ గ్రంథం బైబిలు. చెడ్డ మనిషిని మంచి మనిషిగా చేయడానికి మొదటి ప్రాథమిక అవసరమయ్యిందిగా దేవుడు కోరేది మారుమనస్సు అని ... అది తేటపరుస్తుంది.[4]

## మానవ ప్రతి స్పందన

మారుమనస్సు తెచ్చుటలో దేవుడు చేయగలిగినదంతయు చేశాడని ఏడు బూరలు ప్రకటిస్తున్నాయి. ఏదియెలాగున్నా, కొద్దో, గొప్పో, మానవ జాతి మారుమనస్సు పొందని స్థితిలో నిలిచియున్నట్టు యోహాను వ్రాయవలసి వచ్చింది. "ఈ దెబ్బలచేత చావక మిగిలిన జనులు ... మారుమనస్సు పొందలేదు" అని 20వ వచనం అంటుంది. "వారు మారుమనస్సు పొందినవారు కారు" అని 21వ వచనం తిరిగి అంటుంది.

వారు ఏ పాపముల విషయంలో మారుమనస్సు పొందలేదో 20, 21 వచనాలు ప్రత్యేకించి తెలిపాయి. ఏ చర్యలు ఏ స్వభావము తమ్మును నాశనం చేశాయో వాటినే జనులు హత్తుకొనియున్నారని ఆయన తెలిపాడు. మొదటివి, *హృదయ సంబంధమైన* పాపాలు – ప్రత్యేకించి విగ్రహారాధనయను పాపము: "... చూడను వినను నడువను శక్తిలేనివై, బంగారు వెండి కంచు రాయి కర్రతో చేయబడిన తమ హస్త కృతములైన విగ్రహములను[5] పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారుమనస్సు పొందలేదు" (20బి వ.).[6]

పూర్వ కాలంలో, దేవుడు యిలా ఆదేశించాడు,

> నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.
> పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. ... (నిర్గమకాండము 20:3–5).

ఏ పాపానికైనా హృదయంలో దేవుని స్థానమందు ఎవరో ఒకరు ఏదో ఒకటి నిలుపబడుతుంది. యోహాను పాఠకులు ప్రకటన 9:20ని చదివినప్పుడు, వారు "అసంఖ్యాకములగు శిలలను చిన్న ఆసియాలో" కలిగియున్నట్టును, "పాక్షికంగా గాని చక్రవర్తి పూజా పద్ధతికి కట్టిన గుడుల సంఖ్య పెదిగినట్టును తలంచవచ్చు."[7] "ఆ ప్రాచీన శిలలు ప్రేక్షకుల వీక్షణకు మ్యూజియములో నిలుపబడ్డాయి."[8] అయితే జనులు విగ్రహ పూజలు మానుకున్నారని దాని అర్థం కాదు. కొన్ని సమాజాల్లో, ఆకారం లేని పెద్ద బండలు, లేదా చెట్టు మొద్దులు వారి విగ్రహం. కొందరు మతస్థులు మరియ, యేసుక్రీస్తు "పరిశుద్ధులని" వారు ఎన్నిక చేసికొన్న బొమ్మలకు మ్రొక్కవచ్చు – ఈ పద్ధతిని గూర్చి Eldred Echols యిలా అన్నాడు:

> ఆరాధించే ఏ తప్పుడు రూపమైనా – సెయింట్ యొక్క కన్య మరియ, లేదా

> ఎప్పటికి శిశువులా ఉండే యేసు ప్రతిమయైనా – అది అసత్య దేవతయు దయ్యమునైయుంది. బంగారు గాని లేక సిమెంటు పూత విగ్రహం గాని మాంత్రిక శక్తులు కలిగియున్నట్టు ఆరోపించినప్పుడు, సోదెకు సమానమైన దాన్ని మనం ఆచరిస్తున్నాం. ... విగ్రహారాధన చేసేవారు, తాము నిలుపుకున్న భౌతికమైన శిలలను పూజించుట లేదు, కాని ఎవరికి బదులు ఆ విగ్రహం నిలుపబడిందో ఆ వ్యక్తిని పూజిస్తున్నట్టు చెప్పుకుంటారు. ఆలాటి స్థితిని వారు నిలుపుకొనడం కష్టమైయుంటుంది. ఎందుకంటె కొన్ని కన్య ప్రతిమలకు తరచుగా వారు అద్భుతాలను ఆరోపిస్తారు, లేదా ప్రత్యేకమైన ఆ ప్రతిమయెదుట పూజించడానికి ప్రపంచాన్ని చుట్టు తిరిగి యాత్రలు చేస్తారు.[9]

మనం అధిక స్వనీతిని ప్రదర్శించక ముందు, మనలో ఎంతో మంది కనబడని విగ్రహాలను ఆరాధిస్తున్నాము. అయిననూ అది కూడ విగ్రహారాధనై యుంటుంది:

> ... [మనలో ఎక్కువ మంది] గ్రానైట్‌తో చెక్కబడిన మహా గొప్ప పక్షుల ఎదుట గాని లేదా రాతి కన్నులు గల కొయ్య విగ్రహముల ఎదుటగాని మ్రొక్కము ... కాని యెహోవాతో పోటీపడే యితర దేవతలు యింకా మనకున్నాయి.
>
> బంగారు దూడయెదుట మనమెన్నడును మ్రొక్కకపోవచ్చు, కాని మనం బంగారాన్ని ఆరాధింపవచ్చు. చెక్కబడిన బయలుదేవత ఎదుట మనమెన్నడును మోకరించకపోవచ్చు గాని డాలర్ నోటుమీద కూడ చెక్కబడిన విగ్రహం ఉండవచ్చు. దేవుని ఆరాధనకు పైగా (అహమును) తన్ను లేక వ్యర్థతను, అభ్యుదయేచ్ఛను ఎప్పుడో ఒకసారి పెట్టుకోలేదని చెప్పగలమా? ఈ జీవిత కాలంలో అనేక సంగతులు మంచివి ఉన్నాయి, కాని అవి దేవుడు కావు.[10]

“ధనాపేక్ష” (KJVలో “లోభత్వము” అని ఉంది) కలిగియుండడం విగ్రహారాధనకు సమానమేయని కొలొస్సయులకు 3:5లో పౌలు చెప్పాడు. మన జీవితాల్లో మొదటిగా ఏది నిలుపుకున్న అది మన దేవతయే.[11]

*శరీర సంబంధ*మైన పాపములను నరులు హత్తుకొనియున్నట్టు కూడ యోహాను నొక్కి చెప్పాడు. దేవుని మీద కాకుండ మరొక దానిమీద కేంద్రీకరించి ఉండడం తప్పక తీవ్ర ఫలితాలను ఎదుర్కొనవలసి ఉంటుంది. విగ్రహారాధన వేరుగా ఉన్నప్పుడు, భక్తిహీనత ఫలమైయుంటుంది. మానవ పతనాన్ని పౌలు చిత్రించుటలో, “అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి” అని మొదటిగా పౌలు గుర్తించాడు (రోమా 1:25). ఇది ఈ క్రింది జీవిత నడవడిని తెచ్చింది:

> [అట్టివారు] సమస్తమైన దుర్నీతిచేతను, దుష్టత్వముచేతను, లోభముచేతను, ఈర్ష్యచేతను నిండుకొని, మత్సరము నరహత్య కలహము కపటము వైరమనువాటితో నిండినవారై కొండెగాండ్రును అపవాదకులును, దేవద్వేషులును, చెడ్డవాటిని కల్పించువారును, తలిదండ్రులకవిధేయులును, అవివేకులును మాట తప్పువారును అనురాగ రహితులును, నిర్దయులునైరి (రోమా 1:29-31).

యోహాను దినాల్లో ఉన్న నైతిక వాతావరణంలోనికి వీక్షించే అవకాశాన్ని ప్రకటన 9 మనకిస్తుంది, నిర్దిష్టమైన నాలుగు పాపాల జాబితాను యిస్తుంది: “మరియు తాము చేయుచున్న నరహత్యలును మాయమంత్రములును జారచోరత్వములును[12] చేయ

కుందునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు"[13] (21 వ.).

నాలుగింట మూడు పాపాలు పది ఆజ్ఞలలో శిక్ష విధించబడ్డయే:[14] ఆరు, ఏడు ఎనిమిదవ ఆజ్ఞలు "నరహత్య చేయకూడదు," "వ్యభిచరింపకూడదు," "దొంగిలకూడదు" అనేవే (నిర్గమకాండము 20:13–15). నరహత్య చేయకూడదనేది ప్రాణాన్ని కాపాడడానికే. (ఆదికాండము 9:6; సంఖ్యాకాండము 35:33లను చూడు.) లైంగిక పాపాన్ని నిరోధించడం దేహాన్ని కాపాడడానికే.[15] (1 కొరింథీయులకు 6:18; ఎఫెసీయులకు 5:3; 1 థెస్సలొనీకయులకు 4:3 చూడు.) దొంగతనాన్ని నిరోధించడం ఆస్తిని కాపాడడానికే. (సామెతలు 30:9; జెకర్యా 5:3; ఎఫెసీయులకు 4:28లను చూడు.)

జాబితాలోని మూడవ పాపము – "మాయమంత్రములు" *pharmakeia*[16] నుండి తర్జుమా చేయబడింది, "pharmacy" అనే పదం దీనినుండి వచ్చింది. "ఔషధము (లేక) డ్రగ్స్ (మందుల) ఉపయోగాన్ని ఈ పదం ప్రాథమికంగా సూచిస్తున్నట్టు" W. E. Vine వివరించాడు, అయితే "మాయమంత్రాన్ని" అది సూచించవచ్చు.[17] తరువాత దాని ఉపయోగాన్ని గూర్చి Vine యిలా రాశాడు,

> మాయమంత్రంలో, మందుల వాడకం … తంత్రాలు చదవడంవలన పూజా శక్తులకు విన్నవించుకొనడం, ఆయా మంత్రాలు, తంత్రాలు, వగైరాలు. ఆ ధరఖాస్తుదారుని లేక రోగిని దయ్యముల శక్తి యొక్క దృష్టినుండి వేరుగా ఉంచడానికి డిజైన్ చేయబడిందని చెప్పినా, మాయమంత్రంలో ఉన్న శక్తుల బూటకమైన మూలాలతో ధరఖాస్తుదారుని వాస్తవానికి ఒప్పింప చూస్తారు.[18]

ఇంద్రజాల సంబంధమైన మతాల్లో మందులు వాడబడుతునే ఉంటాయి. ఉదాహరణకు మనం దేశంలో చేతబడులనేవి చేస్తామని చెప్పుకొంటారు. ఇక్కడ అమెరికాలో మానవ మత సంఘాల[19] ద్వారా ఏర్పాటు చేసిన వనమూలికల[20] వైద్య గృహము దీనికి ఉదాహరణ. లోకవ్యాప్తంగా ఈలాటి ఉదాహరణలను అనేకాలు చెప్పవచ్చు.[21] ఇరవైయవ శతాబ్దం యొక్క డ్రగ్ నాగరికతకు దీన్ని వర్తింపజేయవచ్చు.

ఈ నరహత్యలు, మాయామంత్రాలు, అవినీతి కార్యాలు, దొంగతనాలను గూర్చి స్ట్రిక్ట్ ప్రెటరిస్ట్ చదువునప్పుడు, 21వ వచనంలో యోహాను దినంలోని మానవ జాతి యొక్క ప్రత్యేకింపబడిన స్థితిని సూచిస్తాడు. భవిష్యత్ నెరవేర్పు పద్ధతి వెయ్యేండ్ల పరిపాలనావాదులు – భవిష్యత్‌లో ఎప్పుడో ఉండబోతుందని వారు చెప్పే ఏండేండ్ల కాలానికి వారు వర్తింపజేస్తారు. ఏదియేలాగున్నా, నా సిఫారసు ఏమంటే– ఆ రెండు సిద్ధాంతాల వారెవరైనా – తమ చుట్టునున్నవారిని ఒకసారి చూడమని కోరుతున్నాను. ప్రభువు వచ్చే పర్యంతం, ఈ పాపాలు మారుమనస్సు పొందని లోకం యొక్క శీలంగా ఉండింది, ఉంటుంది, ఉండబోతుంది.

అటు హృదయము యొక్కయు యిటు శరీరము యొక్కయు పాపములను యోహాను దాఖలు చేశాడన్న వాస్తవాన్ని నొక్కి చెప్పనిమ్ము. ఈ రెండింటి విషయంలో దేవుడు అక్కర కలిగియున్నాడు. అందువలన మారుమనస్సు అనేది మనిషి లోపలను వెలుపటను, హృదయము, శరీరము, ఆలోచనలు కార్యములతో కూడినదై ఉంటుంది. నిజమైన

మారుమనస్సు "జీవితాన్ని మార్పు తెచ్చే మనస్సు మార్పై ఉంటుంది." (అపొస్తలుల కార్యములు 26:20 చూడు.) Robert Mulholland's మాటల్లో మనకు "అంతరంగ ఓరియంటేషన్" మరియు "వెలుపటి రిస్ట్రక్చరింగ్" అవసర [22] (అంతరంగపు మార్పు వెలుపటి కట్టుబాటు అవసరం).

## ఏదో ఒక చోట, ప్రభువు ఓర్మి అంతమౌతుంది (11:14, 15)

మారుమనస్సు పొందడం – అది తక్షణమే పొందడం ఎందుకు ప్రాముఖ్యం? ఎందుకంటే దేవుని ఓరిమి నిరంతరం వేచియుండదు. ఏదో యొక సమయంలో, యిక మీదట ప్రయాసలు నిష్ఫలమై ఉంటాయని ఆయన తీర్మానిస్తాడు. Michael Wilcock యిలా అన్నాడు, "దేవుని ఓరిమి కాదు, వ్యయమైపోయేది స్పందించగల మానవ సామర్థ్యమే. ఆపైన అవకాశాలు యివ్వడంవలన ప్రయోజనం ఉండదనే స్థాయికి పరిస్థితి చేరుకుంటుంది, మారుమనస్సు పొందనవకాశం లేని మేరకు మనుష్యుడు చేరుకున్నాడు."[23]

అప్పుడు, "ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమై పోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును" (2 పేతురు 3:10).

"రెండవ శ్రమ గతించెను; ఇదిగో మూడవ శ్రమ త్వరగా వచ్చుచున్నది" అని తరువాత పాఠంలో బలిష్ఠుడైన దూత ప్రకటించడాన్ని మనం వింటాం (11:14). ఆరవ బూర మ్రోగింపబడినప్పుడు రెండవ "శ్రమ" నాశనం చేసే సైన్యం విడిపింపబడింది. ఆ బూర మానవాళికి సాధారణమైన దేవుని చివరి హెచ్చరిక.[24] Merrill C. Tenney యిలా రాశాడు, "నిరాకరింపబడిన దిద్దుబాటు నాశనంగా మారుతుంది. మనుష్యులు మారుమనస్సు పొందనొల్లకుంటే వారు ఎత్తివేయబడాలి; ఎందుకంటే దేవుడు నిత్యము సహింపలేడు. ... కాలంలో ఏదో ఒక నిర్ణీత సమయంలో ఆయన జోక్యం పుచ్చుకొని చెడుగును లేకుండా చేసి నీతిని స్థాపించవలసి ఉంటుంది."[25]

కడపటి "శ్రమ" ఏడవ బూరతో వస్తుంది. ఏడవ దూత బూర ఊదినప్పుడు, "దేవుని మర్మము" "సమాప్తమౌతుంది" (10:7). 11వ అధ్యాయం మనకు "చివరి బూరను" గూర్చి తెలుపుతోంది.

> ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు,
> "ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము నాయెను; ఆయన యుగయుగములవరకు ఏలుననెను" (11:15).

అది సంభవించినప్పుడు, మారుమనస్సు పొందే అవకాశము శాశ్వతంగా తొలుగుతుంది!

## ముగింపు

మొదటి ఆరు బూరలవైపు వెనుకకును ముందున్న ఏడవ బూరను చూచి, మనము అనేకమైన ముఖ్య పాఠాలను నేర్చుకోవచ్చు:

(1) పాపము భయంకరమైనది.

(2) అది తాకిన ప్రతిదాన్ని పాపం నాశనం చేస్తుంది.

(3) పాపము దేవుని అవమానిస్తుంది.

(4) మనం పాపం చేసినప్పుడు దేవుడు కనికరము కలిగి మన యెడల ఓరిమి గలవాడై యుంటాడు.

(5) దేవుని కనికరమునుండి మనం మేలు పొందాలంటే – మారుమనస్సు పొందాలి.

(6) నిజమైన మారుమనస్సు మనలను వెలుపటను లోపటను మార్చుతోంది.

(7) సమయము కొంచెముగాను అనిశ్చయంగాను ఉంది. మనం మారుమనస్సు పొందగోరితే, దాన్ని మనం యిప్పుడే చేయాలి!

"బూరలు హెచ్చరించడానికి" ఉపయోగింపబడ్డాయనే ప్రధానమైన సత్యాన్ని నీవు గుర్తుంచుకోవాలని నేను కోరుతున్నాను: ప్రకృతి వైపరీత్యాల ద్వారా, పాపికి సంభవించే భయంకరమైన కార్యాల ద్వారా, యితరులపై పాపము యొక్క భయంకరమైన ప్రభావం ద్వారా దేవుడు మనలను హెచ్చరించ ప్రయత్నిస్తున్నాడు. "ప్రభువా నన్ను ఎందుకు హెచ్చరించలేదు?" అని ఒకడు తీర్పులో కేక వేస్తున్నట్టు నేను ఊహిస్తున్నా. ప్రభువు యొక్క ప్రత్యుత్తరం: "నేను హెచ్చరించాను! మీ ప్రాంతంలో యిండ్లను కూల్చివేసిన పెను తుఫాను నీకు గుర్తుందా? నీవు అబద్ధమాడిన తరువాత, నిద్రలేని రాత్రి గడిపితివే జ్ఞాపకముందా? దేహాలు చెల్లా చెదురుగా పడిపోయిన ఆకస్మిక సంఘటన చూస్తివే గుర్తు లేదా? నేను మాటి మాటికి నిన్ను హెచ్చరించ ప్రయత్నించాను గాని నీవు ఆలకించ లేదు!"

సంవత్సరాల క్రిందట, గ్రేటర్ ఓక్లహోమా సిటీలోని ఒక గ్రామంలోని క్రీస్తు సంఘానికి నేను ప్రసంగించాను. హియరింగ్ ఎయిడ్ పెట్టుకున్న ఒక క్రైస్తవేతరుడు నేను ప్రసంగిస్తుండగా తరచుగా హాజరయ్యేవాడు. నేను ఎంత శ్రద్ధగా అప్పీల్ చేసినా, అతడు కదిలింపబడకయే ఉండిపోయాడు. నేను ప్రసంగ వేదిక ఎక్కిన తరువాత తన హియరింగ్ ఎయిడ్‌ను ఆపివేసి ఉంటాడని నేను ఆశ్చర్యపోతూ ఉండేవాడను. ఆ మనిషిని గూర్చి నాకు తెలియదు గాని, ప్రభువు యొక్క హెచ్చరికలకు అనేకులు తమ చెవులను మూసికొంటున్నారని నాకు తెలుసు (మత్తయి 13:15). నీవు నన్ను అలక్ష్యం చేసినా చేయకపోయినా అది ప్రాముఖ్యం కాదు, కాని దేవునిని అలక్ష్యం చేయవద్దని నేను మనవి చేస్తున్నా! ముసలి Harry లా ఉండవద్దు. అతడు హెచ్చరికలను అలక్ష్యం చేశాడు. నీవు ప్రభువువైపు తిరుగవలసియుంటే, నేడే అలా చేయి![26]

## సూచనలు

[1]Harry చరిత్ర Billy Grahamనుండి సేకరింపబడింది: *Approaching Hoofbeats: The Four Horsemen of the Apocalypse* (New York: Avon Books, 1985), xi, xii. [2]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 123. [3]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 124. [4]Daniel Russell, *Preaching the Apocalypse* (New York: Abingdon Press, 1935), 143-44. [5]The KJV has "worship devils," అని ఉంది. అయితే devil ఒక్కడే. సరియైన పదం "దయ్యములు." పాత నిబంధనలోనేమి, క్రొత్త నిబంధనలోనేమి విగ్రహారాధకుల ఆరాధన దయ్యముల ఆరాధనగా భావింపబడింది (ద్వితీయోపదేశకాండము 32:17; కీర్తనలు 106:37; 1 కొరింథీయులకు 10:20). అబద్ధ బోధ "దయ్యముల బోధగా" భావించబడింది (1 తిమోతి 4:1). [6]ఆలాటి విగ్రహముల వర్ణన బైబిలు అంతటిలో కన్పిస్తుంది. ద్వితీయోపదేశకాండము 4:28; కీర్తనలు 115:4–8; 135:15–18; యెషయా 44:12–20; యిర్మీయా 1:16; మీకా 5:13; అపొస్తలుల కార్యములు 7:41 చూడు. [7]Martin Kiddle, *The Revelation of St. John,* The Moffatt New Testament Commentary Series (New York: Harper & Brothers Publishers, 1940), 165. [8]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 216. [9]Eldred Echols, *Haven't You Heard? There's a WAR Going On!: Unlocking the Code to Revelation* (Fort Worth, Tex.: Sweet Publishing Co., 1995), 180. [10]David Roper, *"The Day Christ Came (Again)" and Other Sermons* (Dallas: Christian Publishing Co., 1964), 65.

[11]ప్రభువును కాకుండ మొదటిగా ప్రజలు పెట్టేవాటిని పేర్కొనుమని నేను Judsoniaలోని క్లాసు సభ్యులను అడిగాను. వారు మంచి లిష్టును తయారు చేశారు. [12]"అవినీతి" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *porneia* జారత్వపు పదం (KJV చూడు). సందర్భంలో, సాధారణమైన లైంగిక పాపం. NIVలో "లైంగిక అవినీతి" అని ఉంది. [13]ఈ పాపాలు యోహాను నాటికి (మాదిరిగాను) ఉదాహరణగాను మన దినాల్లో కూడ అది సాధారణంగా ఉంది. లేఖనాల్లో ఈలాటి పాపాలు ఒక గుంపుగా కూర్చబడ్డాయి (యిర్మీయా 7:9; హోషేయ 4:2; గలతీయులకు 5:19–21 చూడు). [14]మనం పది ఆజ్ఞలనబడేవాటిచేత బంధింపబడియుండలేదు. అయితే క్రొత్త నిబంధనలో వాటిలో తొమ్మిది తిరిగి చెప్పబడ్డాయి, 21వ వచనంలో తప్పుగా ఎంచబడినవాటితో పాటు (రోమా 13:9 చూడు). (ఆ పది ఆజ్ఞలలో క్రొత్త నిబంధనలో తిరిగి చెప్పబడని ఆజ్ఞ – నాల్గవ ఆజ్ఞ: "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకము చేసికొనుము" అనేది.) [15]ఈ నిరోధము వివాహమును గృహాన్ని కూడ భద్రపరచింది. [16]ఈ గ్రీకు పదము క్రొత్త నిబంధనలో ముమ్మారు కన్పిస్తుంది: అది యిక్కడ, ప్రకటన 18:23లో, మరియు గలతీయులకు 5:20లో. ఈ పదాన్ని KJV "witchcraft" గలతీయులకు 5:20, తర్జుమా చేసింది. కాని NKJV "sorcery" అని. NIVలో "magic arts" అని ప్రకటన 9:21లో, కాని "magic spell" అని ప్రకటన 18:3లో ఉంది. "Conjuring" మరియు "sorcery" అనేవాటి మధ్య వ్యత్యాసం చూడ కొంత విలువ ఉంది: పేరుగాంచిన "మాంత్రికులు" కొంత మాంత్రిక శక్తివలన చేస్తున్నట్టు నటిస్తారు కాని, వారి "మాంత్రిక క్రియలు" వారి శ్రోతలను దిగ్భ్రమ కలిగించేవాటికంటే అధికంగా ఉంటాయి. [17]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words,* ed. John R. Kohlenberger III with James A. Swanson (Minneapolis, Minn.: Bethany House Publishers, 1984), 1064-65. [18]Ibid., 1065. [19]అమెరికా మానవ మత సంఘం అనేది అనేక కొండ జాతుల అమెరికన్ ఇండియన్‌లు గల సంఘం. ఈ సంఘాలలో కొంత క్రైస్తవ బోధతోపాటు వన మూలికల మందులను ఉపయోగిస్తారు. [20]"Peyote" ఆకులు లేకుండా బలమైన కాండమును కలిగిన ఒక మొక్క, ఇది దక్షిణ సంయుక్త రాష్ట్రాలలో దొరుకుతుంది.

[21]విద్యార్థులకు పరిచయముగల దానిని ఉపయోగించు. [22]M. Robert Mulholland, Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland, Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 199. [23]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 102. [24]ఏడు పాత్రలు యింకను రావలసియుంది (15, 16 అధ్యాయాలు) శిక్షపై అవి నొక్కి చెప్పుతాయి – హెచ్చరికల మీద కాదు. [25]Merrill C. Tenney, *Proclaiming the New*

*Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 44. Tenney తన పాయింటును సొదొమ, గొమొఱ్ఱా, బబులోను, యెరూషలేము వగైరాలతో ఉదహరించాడు. [26]ఈ పాఠం ప్రసంగంగా ఉపయోగిస్తే క్రైస్తవేతరులు దేవునియొద్దకు ఎలా రావాలో మరియు తప్పిపోయిన క్రైస్తవుడు తిరిగి ఎలా రావాలో వివరించు.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. నీవెప్పుడైనా హెచ్చరికలను అలక్ష్యం చేసి పర్యవసానాలను అనుభవించావా?
2. పాపము యొక్క భయంకరమైన పర్యవసానాలు మారుమనస్సు పుట్టించాలని దేవుడు కోరుతున్నాడు – అయితే అది అలా చేసిందా? (9:20, 21 చూడు.) నేటి సంగతి ఏమి? పాపము యింకను భయంకరమైన పరిణామాలను తెస్తుంది, అది ఎక్కువ మంది జనులకు మార్పు కలిగిస్తుందా?
3. విగ్రహారాధన నేటికి సమస్యయేనా?
4. 21వ వచనంలో ప్రస్తావించబడిన నాలుగు పాపాలను చర్చించు. ఈ పాపాలు నేడును ఉన్నాయా?
5. జనులను తనవైపుకు తెచ్చే ప్రయత్నం కొనసాగించడానికి హేతువేమీ లేనట్టు దేవుడు ఏదో యొక దినాన తీర్మానిస్తాడా? అప్పుడేమి జరుగుతుంది? తీర్పు దినం కొరకు నీవు నేను ఎట్లు సిద్ధపడగలం?